# కాపురం

## 1-వ దృశ్యము

(తలుపులు బాదిన చప్పుడు)

సోమమ్మ: ఎవరది అట్లా దబాదబా బాదేస్తున్నారు? తలుపులు విరిగిపోవూ. వస్తున్నా, వస్తున్నా.

(బయటనుంచి) పాలు, పాలు. తలుపు తియ్యండి, యే జాముకి వినిపించుకోరే మమ్మా.

(తలుపుతీసిన ధ్వని)

సోమమ్మ: పాలు తెచ్చావా? ఇదిగో ఈ చెంబులో పొయ్యి.

పాలమ్మి: ఏమమ్మగారూ, ఎంత పిలిచినా పలకరూ?

సోమమ్మ: నాబొంద! రాత్రంతా నిద్దరపట్టక తెల్లవారుజామునే కునుకుపట్టింది. పోనీ నేను సరేసరి నా కోడలికేం చెప్పు. బారెడు ప్రొద్దెక్కింది గదా, ఇంకా పట్టెమంచం దిగలేదు. బోలెడు పాచిపని ఉంది. ఇదంతా ఎప్పుడయేటట్టు, యేమిటి ఖర్మం. ఈ కాలపు కోడళ్ళకు మనం చెప్పలేమమ్మా.

పాలమ్మి: క్రొత్తకాపురం గదండమ్మగారూ?

సోమమ్మ: క్రొత్తకాపురమూ, వట్టు బంసలూ, కాపురానికొచ్చి మూడునెలలయితే, యింకా క్రొత్తపెళ్లికూతురేనా? ఏమిటోలే ఈ కాలపువాళ్లకి ఇల్లు, పనీ పాటా చేసుకుందాం అనే ధ్యాసే లేకపోతే మనమేం చేస్తాం. కాలమమ్మా, కాలం!

పాలమ్మి: నాకుప్రొద్దుపోయిందమ్మా, నే వస్తాను. ఆ పాలచెంబు తియ్యండి.

సోమమ్మ: యేమే లలితా? తూర్పు వేపుచూడు. ఎంతప్రొద్దెక్కిందో? ఇంకా వీధివాకిలి చిమ్మనన్నా చిమ్మలేదే?

లలిత: (అప్పుడే లేస్తూ ఆవలిస్తుంది) ఏమిటండీ అత్తయ్యగారూ, ఇంకా సరిగా తెల్లవారనన్నా లేదు. గందరగోళం చేస్తున్నారు?

సో: ఇంకాపైగా మంచంమీద దర్జాగా కూర్చొని ప్రొద్దు పోలేదంటున్నావా? నీతాత ఎవడు చేస్తాడీ చాకిరీఅంతా?

రామం: (లేస్తూ) ఏమిటమ్మా ప్రొద్దున్నే గొడవ చేస్తున్నావు?

సో: అవును రా నీకు గొడవగానే ఉంటుంది. ఉండదూ మరి?

రామం: అదికాదమ్మా, ఆ పనిమనిషిని కుదుర్చుకుంటే పొయ్యేదానికింత రభసెందుకు? దానికిచ్చే ముష్టివాలుగు రూపాయలతో మనం మేడలుగట్టబోతున్నామా?

సో: అవునులేరా, వందలు సంపాయించి పడేస్తున్నావు గదూ? ప్రొద్దున్నే లేచి పాచిపనిచేసుకోలేదుటరా ఎంత సుకుమారి అయినా?

ల: అబ్బ మీ రెందుకు పోట్లాడుకొంటారు మధ్య? ఇదుగో నే లేచి వస్తున్నా, కాస్త వళ్లు బడలికగావుంటే పడుకొన్న దానికింత ఆర్భాటం చేశారు.

(గిన్నెలు తోముతున్న చప్పుడు)

## 2-వ దృశ్యము

రాత్రి—

సో: యేమే లలితా? అప్పుడే గదిలోకి చేరేవా?

ల: (దూరాన్నుంచి) వస్తున్నా నత్తయ్యగారూ, వారు మంచినీళ్ళు డిగితే ఇచ్చివస్తున్నా.

సో: ఏదోవంకలే నీ కసలు పనిమీద ధ్యాసుంటేగా? ఈ ఎంగిళ్లన్నీ ఇట్లావదిలి పెట్టి దుడదుడాపోవటమే.

ల: నేను ఎక్కడికి పోలేదండీ? ఈ ఎంగిళ్లు ఎత్తి వంటిల్లు కడగకుండా ఎక్కడకు పోతాను?

సో: అంతేలే మాటకుమాట సమాధానం చెప్పటం నేర్చావు.

ల: జవాబు చెప్పకపోతే మీకెలా తెలుస్తుందత్తయ్యగారూ?

సో: అబ్బబ్బ! నీతోనే వేగలేనమ్మా. సరేలే ఈవంటిల్లంతా శుభ్రంచేసి, చిన్నబ్బాయికి పీటవేసి ఉంచు, వాడే వూళ్లేలడానికెళ్లాడో, ఇంకా రాలేదు వెధవ!

## 3-వ దృశ్యం

(పడకగదిలో లలిత, రామం)

ల: యేమండీ! మాపుట్టింటికి వెళ్లాలని ఉందండీ? మూడునెలలయింది మా అమ్మానాన్నవాళ్ళని చూసి ఈ సంక్రాంతి పండుగకు పోయొస్తాను పంపించరూ?

రామం: దానికేంలే లలితా రేపు అమ్మతో చెప్పిపంపిస్తాను.

ల: ప్రతిదానికీ అమ్మగారి పర్మిషను ఉండాలా ఏమిటండీ?

రామం: పెద్దవాళ్లింట్లో ఉన్నప్పుడు, మనం వాళ్ల మాటనుబట్టి పోవాలి.

ల: దేనికండీ పెద్దవాళ్లు వయసుకా బుద్ధికా? ప్రతిదానికీ మీ అమ్మ యేదో సాకు చెపుతుంది. నేను కాపురానికి రాకముందు ఉన్న పనిచేసే మనిషిని తీసేసింది గద, చాకిరీ అంతా చచ్చేటట్టు నే చేసుకోవాలి. అప్పటికీ మీ అమ్మ చేతిలో తిట్లు, సణుగులు తప్పవు. చేసినకొద్దీ చెయ్యమంటుంది. మీరేమో చూస్తూ ఊగుకొంటారు.

రా: లలితా యేంపని చేసినా మనయింట్లోనే, మనకోసమే గదా?

ల: అయితే దాని కంతూ పొంతూ ఉండక్కరలేదుటండీ. మనిషయి పుట్టింది చాకిరీకేనా?

రా: అమ్మయినా నీ మేలును కోరుతుంది గాని కీడును కోరుతుందా?

ల: అవును మాటలు బాగా చెప్తారు. మొన్న జ్వరంపడ్డ రెండురోజులూ నానా శాపనార్థాలు పెడుతూ చాకిరీ చేసుకుంది. మళ్ళ అదే కూతురయితే అలా చేస్తుందా? కాలు క్రిందపెట్టనియ్యకుండా అన్ని పనులూ చూసుకోదూ? ఎందుకండీ ఇంత పక్షపాతం కోడలంటే. కోడలు కూడా ఒక తల్లి కూతురని మీ అమ్మకు తెలీదా?

రా: లలితా నీవు చదువుకున్న దానివి. అన్ని సంగతులు పూర్తిగా అర్థం చేసుకొనగల దానివి. నీకు నేను చెప్పాల్సిన అవసరం లేదు. కోడలికీ, అత్తకీ వస్తున్న ఈ మనస్పర్థ లీనాటివి కావు. ఈ అత్తాకోడళ్ల ద్వేషం పోవాలంటే, అత్తలంతా గుర్తించాలి తాముకూడా ఒకప్పుడు ఒక యింటి కోడళ్ళమేనని; తమ కోడళ్లు కూడా ఒక తల్లి కూతుర్లేనని.

ల: ఆ సంగతి మీ అమ్మకు మీ రెందుకు చెప్పలేరు?

రా: లలితా అదే నా తల్లితో చెపితే, 'వెధవా? నువ్వు నాకు చెప్పొచ్చావా? నాకు తెలీదా? నా పాలతో పెరిగి పెద్దవాడవై చివరికి నాకే నీతులు నేర్పొచ్చావా? కట్టుకొన్న పెళ్ళానికి చెప్పుకోలేక నా జోలికి వస్తున్నావా? అవునులే 'అడ్డాలనాడు బిడ్డలు గాని గడ్డాలనాడు బిడ్డలా' అని మనవాళ్లు చెప్పిన సామెత ఊరికే పోతుందా?' అంటుంది. చూసే పరాయివాళ్ళకు గూడా ఇదంతా రభసగానే ఉంటుంది

శ్రీరాగి

ల: అందుకని వాళ్ళ మనసులో మార్పు వచ్చేదాకా నా గతి యింతేనన్న మాట!

రా: లలితా? అక్కడే చదువుకొన్న యువతికీ చదువురాని యువతికీ తేడా. చదువుకొన్నందుకు నీ గొప్పదనం చూపించాలి. ఎదుటివాళ్లు నిన్ను తిట్టారని, నీవు ఎదురుతిరిగి తిడ్తే, ఇద్దరూ బజారున పడి అల్లరవటమేగదూ? ఎదుటివారు దౌర్బల్యానికి గురి అయినప్పుడు, మన మా దౌర్బల్యానికి లొంగకుండా ఉండటమే గొప్పదనం. ఆమె తిట్టినప్పుడల్లా నీవు తలవంచుకొని పోతుంటే, ఎన్నిసార్లని నిన్ను తిడుతూ ఉంటుం దామె? తిట్టి తిట్టి విసిగత్తి ఊరుకొంటుంది. దానికే నీ వెదురుతిరిగితే ఆమె మరింత రెచ్చిపోతుంది. అభిప్రాయభేదం వచ్చిన ఇరువురూ కలిసి గొంతెత్తితేగదా కలహం అయ్యేది? రెండు చేతులనూ కలుపుతేగదూ చప్పుడయ్యేది. లలితా చదువంటే పుస్తకాలద్వారా భాష గాదు నేర్చుకొనేది. ఆ భాష మన కందచేసే భావాలు నేర్చుకోవాలి. గ్రంథాలు పఠించటం పదాలకోసం కాదు. ఆ పదాలు మన కందచేసే భావాలకోసం. ఒక రచన చదవటం ఆ రచయిత మన కందచేసే సందేశంకోసం. కాని ఒక సంగతి. నా మీదా నీ మీదా ఆధారపడి కొంతమంది, అంటే నాకు నా తల్లిదండ్రులు, అన్నదమ్ములూ, అక్కచెల్లెళ్లూ, నీకు నీ తల్లిదండ్రులూ, అన్నదమ్ములూ, అక్కచెల్లెళ్లూ ఉన్నారు చూడు. ముందు వాళ్ల సౌఖ్యం మనం చూడాలి. తరువాత మన సంగతి చూసుకోవాలి. అంతమాత్రంచేత నాకు నీమీదా, నీకు నామీదా ప్రేమలేదనుకోవటం బుద్ధి పొరపాటు.

## 4-వ దృశ్యం

సో: అబ్బాయి, అబ్బాయి, ఎక్కడరా?

రా: ఇక్కడే నమ్మా! ఎందుకంత ముంచుకొనిపోయినట్టరుస్తావు?

సో: అవునులే అరవటంగానే వుంటుందిలే. ఇట్లా దొడ్లోకి రా. నీభార్య చేసిన పనితనం చూద్దుగాని (దొడ్లోకి వెళ్లినట్లు నడక చప్పుడు, పిండికొడుతున్న ధ్వని)

సో: చూసేవుట్రా ఆ పిండి దంచమంటే ఎట్లా దంచుతున్నదో? చూడు, ఆ కుండి చుట్టూతా పిండంతా ఎట్లా చిమ్మిందో సగం పిండంతా నేలపాలేగదా? ఇట్లా అయితే సంసారం ఎలా గడుస్తుందిరా నాయనా?

సో: ఇది చాలదుటరా ఇంకా ఏమి కావాలి?

ల: అత్తయ్యగారూ, ఊరికే అలా ఎందుకిదవుతారు. ఒకసారి రెండుసార్లు చూపిస్తే పనిచేసుకుపోనూ?

సో: ఆఁ పని చేసేటట్టే ఉన్నావు! నీవు పని చెయ్యటానికొస్తేగా?

ల: ఊరికే ఎందుకండీ అలా మాటలంటారు?

సో: ఏంరోయి నువ్వు దగ్గరుండి నీ పెండ్లాముచేత మాటలనిపించేటట్టున్నావు? అయ్యో రాత!

రా: లలితా నువ్వూరుకో. ఇంట్లోకి పద.

ల: ఊరుకోక నేనేం చేశానండీ?

రా: అబ్బబ్బ! ఈ పాడుకొంపలో నే నుండలేను. ఎప్పుడూ ఏదో గొడవ!

(బయటకు నిష్క్రమణ)

## 5 వ దృశ్యం

రా: (స్వగతం) అబ్బబ్బా, ఈ అత్తాకోడళ్ళ మధ్య నేను చచ్చిపోతున్నాను. పోనీ అది చిన్నపిల్ల ఊరుకోవమ్మా అంటే ఈమె ఊరుకోదు. లలితా నువ్వు చదువుకొన్న దానివి గదా, ఆమె చెప్పినట్లు

# కోడలు

ల: అబ్బ! ఎంత లెక్చరిచ్చారండీ?

రా: అక్కడే నీలో ఉన్న దౌర్బల్యం బయటపడుతున్నది. ఇప్పుడు నే చెప్పిన మాటలే నీ పాఠ్యపుస్తకంలో ఉంటే, చక్కగా కంఠతా బెట్టి పరీక్షలో రాస్తావు. కాని దేనికి పరీక్షలో వ్రాయటం? అవి నీ మనస్సుకు ఎక్కేందుకు నీ చేత కంఠతా పెట్టిస్తున్నారుగాని పరీక్షలో వ్రాసేందుకు గాదు. లలితా మనం చదువుకొన్న విజ్ఞానాన్ని మన దినచర్యలో ఇముడ్చుకోవాలి. అలా చెయ్యనినాడు నీ చదువూ, నా చదువూ వ్యర్థం.

ల: సరేగాని నాకు చీర ఎప్పుడు కొంటారు? నా చీరల సంగతి మీ కెందుకు జ్ఞాపకముంటుంది? మీవాళ్ల సంగతి చూసుకొంటారుగాని నా సంగతి మీ కెందుకు గుర్తుంటుంది?

రా: లలితా అక్కడే నీవు పొరబడుతున్నావు. మనకు వివాహమయిన మరుక్షణంనుంచీ, నాకు నువ్వూ, నీకు నేనూ గాక మరింకెవ్వరు దిక్కు? నీ మనస్సులో అలాంటి దురభిప్రాయాలు పెట్టుకోవాక.

రా: దీనికేటమ్మా ఇంత ఆర్భాటంగా పిలిచేవు? చిన్నపిల్ల గాదూ? ఎప్పుడన్నా పుట్టింట్లో చేసి ఎరుగునా ఏమన్నానా?

సో: అయితే దానికి బుద్ధి చెప్పడం పోయి దాన్నే వెనకేసుకొస్తావేం రా?

రా: అదికాదమ్మా? అది పిండి పారబొయ్యాలని పోస్తుందంటావా? పని చేతగానప్పుడు చెప్పి, ఒకతడవా రెండుతడవలు చూపించి చేయించుకోవాలిగాని ఎందుకమ్మా యింత రభసా?

సో: సరేలేరా? నీకు చూపించటం నాదే బుద్ధి తక్కువ. మీరూ మీరూ ఒక్కటి. మధ్య నేనే చెడ్డదాన్ని. దాన్నేమన్నా అంటే అది ఘుంయిమని లేస్తుందాయె. నువ్వు కొడుకువిగదా అని నీతో చెప్తే దాన్నే వకేసుకొస్తావు? బాబూ ఈ బాధ నేను పడలేను గాని నన్నెక్కడన్నా పంపించెయ్యి. హాయిగా ఎక్కడో ఒక మూల 'రామా, కృష్ణా' అనుకొంటూ కూర్చుంటా.

రా: ఇప్పుడు నిన్నేం బాధ కెట్టానమ్మా ఎక్కడికో వెళ్తానంటావు?

పోరాదా అంటే అది ఊరుకోదు. రామ! రామ! ఈ అత్తాకోడళ్ళ పోట్లాట మా యింటోనేనా ప్రతియింట్లో ఉంటుందా? వీళ్లమధ్య నే ఛస్తున్నా. *My god!* ఫస్టు వరల్డు వారయిపోయింది. సెకండు వరల్డు వారయిపోయింది. దేశాలు శాంతించినయి. కాని ఈ అత్తాకోడళ్ళ 'వార్' ఎప్పుడంత మవుతుందోరా బాబూ? పోనీ మదర్ *old woman* అని వదిలేద్దాము మరి కొత్తే జిల్లోనుంచి బయటకొచ్చిన ఈ ఎడ్యుకేటెడ్ గరల్సు మా టేమిటి? ఏమో! ఆ బ్రహ్మదేవుడు ఈ అత్తాకోడళ్లమీదేదో శాపం బెట్టుంటాడు. లేకపోతే ప్రతియింట్లోనూ ఏమిటీ *Nuisance* పోనీ శాంతిసంభాషణలు సాగిద్దామా అంటే కొడుకుల *mediation* వాళ్లకు సుతరామూ పడదుగదా? ఇంక యింట్లో రోజూ జరిగే కొట్లాటలు తీర్చటానికి *U. N. O* నుంచి *peace commission* తెచ్చుకోవాలి? *what nonsence*?

భారతప్రశస్తి




స్త్రీల ఆరోగ్య భాగ్యానికి
లోధ్ర
కేసరికుటీరం లిమిటెడ్, మద్రాస్

నారసింహ లేహ్యము




బంగారు చేర్చబడినది. మేహము, నిర్బలత, నిస్సత్తువ శుక్లనష్టమును హరించి బలమును, కాంతిని, వీర్యవృద్ధిని కలిగించు వరప్రసాదము—
20 తు॥ డబ్బి రు. 8-4-0 పోస్టేజి 12 అ.
బి. సి. పి. & కంపెని. "ఆయుర్వేదసమాజం"
పెరిదేపి- నెల్లూరు జిల్లా.

కాశ్మీర్
అన్నిదగ్గులకు అమోఘమైనది
గిరిజా & కో., రాజమండ్రి

## 6-వ దృశ్యం

రా: యేమమ్మా, లలిత పుట్టింటికి వెళ్లి ఒక నెలరోజులుండి వస్తుందట. నేను దిగబెట్టి రమ్మంటావా?

సో: దాన్ని సంక్రాంతి పండక్కి పుట్టింటికి పంపి కూర్చుంటే ఇక్కడ పనిపాటలన్నీ ఎవరు చూస్తార్రా.

రా: పనిమనిషిని పెట్టుకొందాం. చాకిరీ ఎప్పుడూ ఉండేదేగా.

సో: అదిగాదురా, అమ్మాయిని, అల్లుణ్ణి పండక్కి తీసుకురావట్రా. పాపం అది ఎట్లావుందో ఏమో ఉత్తరం గూడా రాలేదు.

రా: యింకా క్రొత్తఅల్లుడే నా పండక్కి తీసుకురావటానికి. ముగ్గురి పిల్లలను కన్నతర్వాత గూడా యింకా క్రొత్త అల్లుడికి మర్యాదలు చేసినట్లు చెయ్యమంటావా?

సో: నా ఖర్మరా బాబూ. వాళ్ల నాన్నవుంటే యిట్లా అనేవార్రా? చక్కగా చిలకాగోరింకల్లాగా అల్లుణ్ణికూతురిని పండక్కి పిలుద్దామనుకుంటే నువ్వనేదిదా? నిన్నగాక మొన్న పెళ్లయిందో లేదో అప్పుడే తోబుట్టువును మరిచిపోతావా? ఎంతయినా మగవాళ్లురా అబ్బాయి.

రా: అదేమమ్మా ఏదన్నా అంటే చెల్లాయిమీద నాకు ప్రేమలేదంటావు? యీ పండక్కి పోనీ లలిత పుట్టింటికి వెళ్తానన్నది గదా అని వాళ్ళని పిలవద్దంటున్నా గాని, పిలవటం అసలేమానేయమన్నానా? నీకు కూతురయితే నాకు చెల్లెలుగాదా అమ్మా?

సో: పోనీ నీ భార్యనే తరువాత పుట్టింటికి పంపించుకో.

రా: సరేలే అమ్మా నీయిష్టం.

సో: ఇవ్వాళే ఉత్తరం వ్రాయి బావను పండక్కి నాలుగురోజులు ముందుగా రమ్మని.

## 7 వ దృశ్యం

సుబ్బాయమ్మ: ఏమండీ అల్లుడిదగ్గర నుంచి ఏమన్నా జవాబు వచ్చిందా?

సుబ్బారావు: ఇవ్వాళే ఉత్తరం వచ్చింది.

సుబ్బాయమ్మ: యేమని వ్రాశారు? పండక్కి బయలుదేరి వస్తామన్నారా?

సుబ్బారావు: రారుట- కొన్ని తొందర పనులుండటంవలన యీ పండక్కి అమ్మాయితో రాలేను. వచ్చే పండక్కి తప్పక వస్తానని వ్రాశాడు.

సుబ్బాయమ్మ: అయ్యో! ఖర్మం. పండక్కి అల్లుడూ కూతురూ యింట్లో సరదాగా తిరుగుతూంటే చూసే అదృష్టం నాకు లేదు గాబోలు. పోనీ మీరు స్వయంగా వెళ్లి పిలుస్తే వస్తాడేమో చూడండి.

సుబ్బారావు: నీదంతా పిచ్చి. ఉత్తరం వ్రాస్తే రానివాడు స్వయంగా వెళ్లి పిలుస్తే మటుకు వస్తాడని నమ్మకమేమిటి. యిదంతా మా వియ్యంకురాలి మహిమలాగా తోస్తున్నది. స్వతహాగా మనఅల్లుడు మంచివాడే. క్రిందటిసారి వెళ్లినపుడు 'తప్పకుండా సంక్రాంతిపండక్కి రావాలి సుమా' అని చెప్తే 'అలాగేలెండి' అన్నాడు.

సుబ్బాయమ్మ: తనకూతురంటే తనకెంత ప్రేమో, మనకీ అంతే అన్న సంగతి సోమమ్మగారు తెలుసుకోలేదా? ఈ తడవ పండక్కి మీరేమైనాసరే పోట్లాడిఅయినా నాకూతురుని తీసుకురండి.

సుబ్బారావు: ఇంతలో తొందర దేనికి? తొందరపడితే వ్యవహారం చెడుతుంది. అయినా నేను పోయి ప్రయత్నిస్తాను.

## 8-వ దృశ్యం

(వాకిలి ముందర బండి ఆగినచప్పుడు)

సో: అదిగో అమ్మాయి, రానే వచ్చింది. మా అమ్మే! వంట్లో కులాసాగావుంటున్నదా అమ్మాయి.

జానకి: ఆఁ వంట్లో బాగానే వుంటున్నది.

FRUITOL
THE FRUIT COCK-TAIL




Preferred for mellow moments
MANUFACTURERS
THE INDIA CANNING INDUSTRIES LTD
VIJAYAVADA-2
For Madras City
Sovereign Sales Agency Ltd.,
1-12 Second Line Beach, Madras 1.

సో: ఆయ ఏరీ?

జా: మధ్య దారిలో బజారులో పని వుండి ఆగేరు. మెల్లగా వస్తారు. లలితా కులాసాగా వున్నావా?

ల: ఆఁ కులాసాగానే వున్నాను.

సో: లలితా అట్లా గుడ్లు వప్పగించి చూడకపోతే కాళ్లు కడుక్కోటానికి నీళ్లు తెచ్చియ్యరాదూ?

ల: ఇదిగో తెస్తున్నా నత్తయ్యగారూ.

సో: మరీ నీ వదినెకు ఒక్క పని తెలీదే, చెప్పి చెప్పి నోరు పడిపోతున్నది.

జా: చిన్నపిల్ల గాదుటమ్మా? అలా కసురుకుంటే ఎలాగ?

(ముగ్గురు పిల్లలూ గోలగోలగా ఇదిగో మా అమ్మమ్మ అని అరుస్తూ వుంటారు)

ల: ఇదిగో వదినా నీళ్ళు, కాళ్ళు కడుక్కో. ఓరేయి రామూ, గోపీ, మధూ మీకు కాళ్లు కడుగుతాను రండి.

సో: అమ్మాయి లలితా, కాసినికాఫీనీళ్లు పెట్టమ్మా. జానకి ప్రొద్దున కాఫీ త్రాగిందో లేదో.

జా: కాఫీ త్రాగే బయల్దేరామమ్మా. మళ్ళీ యిప్పుడు దేనికి?

సో: ప్రయాణంచేసి అలసి వచ్చావు. కాసిని కాఫీనీళ్లు త్రాగుదు గాని.

(రామం ప్రవేశం)

సో: అదిగో అబ్బాయి వచ్చాడు.

రా: అరే, చెల్లాయి వచ్చిందే! జానకీ కులాసాగా వున్నావా? బావగా రేరీ? అరేయి గోపీ, రామూ, మధూ, మీ మామయ్యను మర్చిపోయినారా. రండి రండి.

(పిల్లలు మామయ్యా, మామయ్యా అంటూ వస్తారు)

జా: కులాసాగా వున్నా మన్నాయి. మీ బావగారు బజార్లో పనివుండి ఆగిపోయ్యారు. ఈపాటికే వస్తూ ఉండాలి.

సో: రామం, జానకి చిక్కినట్టు కనబడటంలేదూ?

జా: పో అన్నాయ్. అమ్మ మాటల కేంలే, మీ బావగారు రోజురోజుకూ బలిసిపోతున్నానని హేళనచేస్తూ ఉంటారు.

రా: జానకి చిక్కలేదు బలవలేదు. ఇదివర కెట్లా వుందో ఇప్పుడూ అట్లాగే వుంది.

సో: రామం యింట్లో కూరలేమీ లేవు. యిన్నికూరలు తొందరగా మార్కెటుకెళ్లి తీసుకురా నాయనా. నీ చెల్లాయికి కూరలేంది అన్నం సయించదు.

రా: లలితా ఆ సంచీ ఇట్లా ఇయ్యి బజారుకు వెళ్ళొస్తాను.

(రామం నిష్క్రమణ)

(సోమమ్మ అల్లుడు ప్రకాశరావు ప్రవేశం)

సో: రా! నాయనా రా. ఎన్ని ఉత్తరాలు వ్రాసినా సమాధానం వ్రాయ వేమయ్యా.


ప్ర: వారానికొకసారి మీ అమ్మాయి క్షేమసమాచారాలను గురించి వ్రాస్తూనే ఉంటిని. ఇంకా ఎన్ని రాయమంటారు? మా బావమరిది ఇంట్లో లేడాయేం?

జా: అన్నాయ్ ఇప్పుడే మార్కెటుకు వెళ్లాడు; బావగారికి కూరలు లేంది ముద్ద దిగదుగదూ, అందుకని కూరలు తేవటాని కెళ్లాడు.


ప్ర: అవునులే నీ పేరు చెప్పుకొని నేను కూడా తింటాను. అన్నట్లు మీ వదిన లలిత కనపడదేం?

జా: యింట్లో పనిచేసుకొంటున్నది. (పెద్దగా) లలితా మీ అన్నయ్యగారు పిలుస్తున్నారు.

ల: (లోపలనుంచి) వస్తున్నా. కులాసా అన్నయ్యగారూ?



స్టీల్ మాష్టరు
( మడత కుర్చీలు )



ధర
రు. 16/

అథరైజ్డు డీలర్లు
మాధవ అండ్ కో
పార్కు రోడ్డు, బెజవాడ
ఆంధ్రదేశమందు ప్రతి పట్టణములోను
యేజంట్లు కావలెను.

రు 1000 బహుమానం
లెప్రసీ క్యూర్
(రిజిష్టర్డు)
కుష్టు, బొల్లి, సుఖరోగాదులకు
గ్యారంటీ చికిత్స.
అన్ని భాషలలోను కేటలాగు ఉచితం.
లక్ష్మీ అండ్ కో
(రిజిష్టర్డు)
H. O. వాల్తేరు, ఆర్. యస్.
బ్రాంచీలు:
2/135 బ్రాడ్వే, మదరాసు.
గాంధినగర్, విజయవాడ.
కటక్, సికింద్రాబాదు,
రాజమండ్రి etc.

ఒక గంటలో యౌవ్వనము
కామస్తంభన
ధాతుపుష్టి, సంసారసుఖము నిమ్పుటలో
సాటిలేనిది. వీర్యనష్టము చెందిన వృద్ధులయందు
శక్తి, ఉత్సాహము నిచ్చును. రు. 2-8-0
మదన మంజరి ఫార్మసీ
184, చైనా బజారురోడ్డు, మద్రాసు.
బెజవాడ—శ్రీనివాస మెడికల్ స్టోర్సు పార్కు
రోడ్డు, రాజమండ్రి—ఈశ్వరదాస్ & కో,
మెయిన్ రోడ్డు. నెల్లూరు: ఆర్యన్ ఫార్మసీ,


ప్ర : యేమమ్మాయి, చిక్కిపోయినావు. పని ఎక్కువయిందా యేం?

అ : లేదండీ అన్నయ్యగారూ నేనేం చిక్కాంలే?

ప్ర : ఎందుకమ్మాయి బూకరిస్తావు? నీవు కాపురానికొచ్చే క్రొత్తలో ఎలా ఉన్నావు, ఇప్పుడెలా ఉన్నావు? అన్నం సరిగా తింటం లేదు కాబోలు. అమ్మకోసం బెంగపడ్డట్టుంది. ఏమండీ అత్తగారూ పాపం లలితను పండక్కి పుట్టింటికి పంపించరాదూ?

సో : నీదంతా చోద్యమయ్యా, కాపురానికొచ్చి ఇంకా మూడునెలలు కాలేదు. అప్పుడే అమ్మకోసం బెంగపెట్టుకొందా?

అ : వస్తా నన్నయ్యగారూ, లోపల చాలా పనివుంది (నిష్క్రమణ).

జా : ఏమమ్మా, పోనీ పాపం ఓదినెను వాళ్ళ పుట్టింటికి పంపించరాదుటమ్మా?

సో : ఏమో మీరంతా వస్తారు. అంతా ఇంట్లో వుంటే సరదాగా వుండొచ్చు ననుకున్నాను గాని, అమ్మకోసం బెంగపెట్టుకొందని నాకేం తెలుసు. బెంగపెట్టుకోటానికి చిన్న పసిపాపా యేం?

ప్ర : మీ అమ్మాయిదగ్గరనించి వారం రోజుల కొకసారి ఉత్తరం రాందే ఉండలేరే, లలితమాత్రం వాళ్ళ అమ్మకు అలాంటి పిల్ల కాదుటండీ?

(ఇంటిముందు బండి ఆగిన చప్పుడు)

జా : మన యింటిముందే బండి ఆగింది. ఎవరో వస్తున్నట్టున్నారు?

(సుబ్బారావు ప్రవేశం)

సో : ఓఁ వియ్యంకులుగారా. రండి, రండి, అమ్మాయ్ కాళ్ళకు నీళ్ళు తెచ్చియ్యమ్మా! అలా కుర్చీలో కూర్చోండి.

సు : మీ అల్లుడుగారెక్కడే వున్నారే? ఏమండీ ప్రకాశంగారూ ఎప్పుడూ రావటం.

ప్ర : నేనూ ఇంతకుముందే వచ్చానండీ?

సు : పిల్లలంతా కులాసా?

ప్ర : ఆఁ ఆఁ అంతా కులాసేనండి మీ దయవల్ల.

సు : అల్లుడుగారు లేరల్లేవుందే.

ప్ర : ఇప్పుడే బయటికెళ్ళాడండి.

సో : అమ్మాయి లలితా, మీనాన్నగారొచ్చారే, ఒక్కసారిలారా (సుబ్బారావుతో) ఏమిటో పనిచేస్తూనే వుంటుంది ఎప్పుడూ! వద్దంటే వినదూ ఎలాగండీ మీ అమ్మాయితో.

అ : (ప్రవేశిస్తూ) నాన్నా ఎప్పుడొచ్చారు?

సు : ఇదేనమ్మా రావటం. అదేమమ్మా అలాగున్నావు. అంత చిక్కిపోయావేం? ఏమండీ అక్కగారూ అమ్మాయి ఒంట్లో బాగా లేకపోతే అల్లుడుగారిచేత ఒక్క కార్డు ముక్క రాయించకూడదుటండీ.

సో : అదేంటన్నగారూ, అదేమన్నా నాతో చెప్తుందా, చేస్తుందా? మీకు కార్డురాయించటానికి.

అ : నాకేం నాన్నగారూ, బాగానే వున్నానా.

సు : నీకేం తెలుస్తుందమ్మా చూసేవాళ్ళకు తెలుస్తుందిగాని. ఏమండీ అక్కగారూ అమ్మాయిని అల్లుణ్ణి పంపించండి పండక్కి ఉండి వస్తారు.

సో : అన్నగారూ, మీరు చూస్తూనే ఉన్నారుగా యిప్పుడే మా అమ్మాయి వాళ్ళూ వచ్చారు పండగకి ఉండిపోదామని. మాస్తానే మీ రమ్మాయిని పంపించమంటే ఎలా?

సు : అదిగా దక్కగారూ, నేనెప్పుడో మీకు త్తరం వ్రాశాను అమ్మాయిని అల్లుణ్ణి పండక్కి పంపించమని. అల్లుడుగారుకూడా క్రిందటిసారి నేను వచ్చి అడిగినప్పుడు తప్పకుండా ఈసంక్రాంతి పండుగకి వస్తామని చెప్పారు. ఇప్పుడు మీ రిలా అంటే ఎలా?

సో : ఏమో నాకా సంగతి యేమీ తెలీదు. మీ అల్లుడుగారిష్టం మీ అమ్మాయి యిష్టం. మధ్య నాదేముంది?

(అంటూ లోపలికి పోతుంది)

(రామం ప్రవేశం)

రా : నమస్కారం మామగారూ, నమస్కారం బావగారూ. అంతా ఒకేసారి కూడబలుక్కొని వచ్చినట్టున్నారు?

సు : యేమోయి రామం? అమ్మాయీ నువ్వూ బయలుదేరండి మన వూరు పోదాం.

రా : మా అమ్మగారిని కనుక్కున్నారా?

సు : అదేమిటోయ్ ఇంట్లో నీ పెత్తనమా? మీ అమ్మగారి పెత్తనమా?

రా : అదిగాదు లెండి. పెద్దవాళ్ళున్నప్పుడు వాళ్ళ ఇష్టప్రకారం నడుచుకోవాలె గదా!

సు : ఆమె నిన్న డగమంది.

రా : మా బావగారూ, చెల్లాయి యివ్వాళే వచ్చారు. పండక్కి వాళ్ళ నింట్లో పెట్టి మీ యింటికి రావటం బాగ వుంటుందంటారా?

సు : నాకదంతా తెలీదు. పండక్కి రమ్మని నీకు ముందే వ్రాసినా లేదా?

రా : వ్రాసిన మాట నిజమే లెండి.

సు : మరింకేం. అమ్మాయిని తీసుకొ బయల్దేరండి.

(లోపలనుంచి) సోమమ్మ : మీ కూత

ఇప్పుడు పంపటానికి వీల్లేదు అని చెప్పరా అబ్బాయి.

సు : చూడు నాయనా అమ్మాయి ఈ మూడు నెలలలో ఎలా చిక్కిపోయిందో. పోషణ సరిగా లేదు కాబోలు.

సో : (లోపలనుంచి) ఆమె తినకపోతే బలవంతంచేసి నోట్లో కుక్కుతుంటారా ?

సు : అక్కగారూ అలాగంటారు ? మా అమ్మాయిమటుకు మీ కూతురులాంటిది కాదుటండీ. ఏమయ్యా రామం మాట్లాడవేం ?

జా : నాన్నగారూ ఎందుకండీ ఈ రభస అంతా ? నాకు పోషణ సరిగానే జరుగుతున్నది. నేను మీ అల్లుడుగారు తరువాత వస్తాము మీరు వెళ్లండి.

సు : ఈ రభసఅంతా నీ క్షేమంకోసం, నీ సుఖంకోసమే తల్లీ. నా కళ్లెదుట నువ్వు చిక్కి శల్యమైపోతుంటే చూస్తూ ఊరుకోమంటావా ? ఏమయ్యా రామం, మరి నువ్వు రాకపోతే అమ్మాయినన్నా నా వెంట పంపించు.

రా : ఏంచెప్పమంటారు మామగారూ, తీసుకెళ్లమంటే అమ్మకు కోపం, వద్దంటే మీకు కోపం, ఇటువంటి సందిగ్ధావస్థలో నేనేం చెప్పేది. అంతా మీ యిష్టం.

సు : అంటే పరోక్షంగా పంపించనని చెప్తున్నావు. అంతేగదూ ?

జా : నాన్నగారూ నా మాట విని మీరు వెళ్లిపొండి. వీలు చూసుకొని నేను వస్తాను.

సు : సరేనమ్మ నీ యిష్టం. నేనేది చెయ్యదల్చుకొన్నా నీ మేలుకోసమే గదా. అక్కగారూ ; ప్రకాశంగారూ వెళ్ళొస్తాను. రామం పోయి రమ్మంటావా ?

రా : అదేమిటి ఇప్పుడు వెళ్తానంటారేమిటి భోజనంచేసి సాయంకాలం వెళ్దురుగాని మామగారూ !

సు: ఇంకా భోజనమెందుకులే రామం. వచ్చిన పని వాకిటనే అయిందిగదా. వస్తా. లలితా పోయొస్తానమ్మా.

సో : (లోపలనుంచి) యింట్లో అల్లుడు కూతురు వచ్చిఉంటే కూతురును పుట్టింటికి ఎలా తీసుకువెళ్దామని వచ్చాడో.

రా : అదేమిటమ్మ ఆయన కేం తెలుసు, చెల్లాయీ బావా పండక్కి మనింటికి వస్తారని.

### 9 వ దృశ్యం

ప్ర : జానకీ, జానకీ!

జా : వస్తున్నా, యేమిటండీ గాభరాగా పిలుస్తున్నారు.

ప్ర : యేంలేదు మన పెట్టె, బెడ్డింగు సర్దేయ్.

జా : యేమిటీ విడ్డూరం, ఎక్కడికీ ప్రయాణం ?

ప్ర : వింతలేదూ, విడ్డూరంలేదు. మనం మన వూరు పోదాం త్వరగా తెముల్చు.

జా : అదేమిటండీ మనం పండక్కి ఇక్కడుందామని వస్తింగదూ ?

ప్ర : రావటం ఉందామనే వచ్చాం గాని, ఇదిగో ఇప్పుడే మా ఆఫీసునుంచి

(47-వ పేజీ చూడండి)


## కుష్ఠు ★ బొల్లి

వగైరా మేహపుచ్చులు, సెగ, సవాయి వ్యాధులకు, గ్యారంటీ చికిత్స, కేటలాగు ఉచితం. జి. వి. రెడ్డి అండ్ కో., (రిజిష్టర్డు) "శాక్కారాశ్రమము" గోపాలపురం, తూ. గోదావరి.

## నపుంసకతైలం

అంగ నరముల బలహీనత చెంది చిన్నదైన, తిర్గి యథాప్రకారమై పూర్తి సౌఖ్య మనుభవించుటకు 45 యేండ్ల ప్రఖ్యాతి చెందినది.

1 సీసా రూ.10/ కల్దార్ వి.పి.రూ 1-0-0.

ఆర్డరుతో రు 1/- పంపవలెను.

డా॥ రత్నం సన్స్ మెడికల్ హాల్

మలకపేట బిల్డింగ్స్,

హైద్రాబాద్, దక్కన్.



పోటీ నెం. 6. గవర్నమెంటు రిజిష్టర్డ్ ఫారం నెం. 81.

## ప్రతి ఆల్‌కరెక్టు ఎంట్రీకి రు. 750 లు, ఒక 5 వాల్వు ఎ. సి/డి. సి. అమెరికన్ రేడియో గ్యారంటీ

గ్యారంటీ చెయ్యబడిన బహుమతులలో

ముగింపు తేది (మద్రాసులో) 28-5-52

# రు. 7,500 లు గెలవండి

ఫలితములు (మా విన్నింగ్ స్టార్ లో) 1-6-52

54

| | | | |
|---|---|---|---|
| | | | |
| | | | |
| | | | |
| | | | |

ప్రతి ఆల్ కరెక్టు జవాబుకు మొదటి బహుమతి రు. 750 లు, ఒక రేడియో. మొదటి రెండువరుసలు కరెక్టు జవాబుకు 2 వ బహుమతి రు 100. మొదటివరుస కరెక్టు ప్రతి జవాబుకు 3 వ బహుమతి రు 25. మొదటి వరుసలో మొదటిఅంకె కరెక్టు ప్రతి జవాబుకు 4 వ బహుమతి రు 5. సీలు చేయబడిన మా కీ సొల్యూషనుతో అంకెకు అంకె, వరుసకు వరుస సరిపోవునది కరెక్టు జవాబు. మొదటి బహుమతుల సంఖ్య, వచ్చిన ఎంట్రీలలో మా కీ సొల్యూషనుతో సరిపోలియుండు ఆల్ కరెక్టు ఎంట్రీల సంఖ్యపై ఆధారపడియుండును.

ఈ చతురములో 6 నుంచి 21 వరకు అంకెలు అడ్డం, నిలువు, వికర్ణాలలో ఎటుకూడినా 54 వచ్చునట్లు వెయ్యాలి. ఒక అంకె ఒక్కసారే వాడాలి.

ప్రవేశరుసుము: ఒక ఎంట్రీకి ఒక రూపాయి. 4 ఎంట్రీలకు రు 3. ఎనిమిది ఎంట్రీల సెట్టు రు 5. ఎన్ని చతురములైనా తెల్లకాగితంపై వేసి పంపవచ్చు. ప్రవేశరుసుం మనియార్డరుద్వారాగాని, క్రాస్ చెయ్యని ఇండియన్ పోస్టల్ ఆర్డరుద్వారాగాని పంపాలి. మనియార్డరురశీదు ఎంట్రీలలో పంపాలి. దూరపు, దగ్గరచోట్లనుంచి వచ్చే ఎంట్రీలన్నీ 28-5-52 ఆఖరుపోస్టుకు మాకు చేరాలి. ఉత్తర ప్రత్యుత్తరములు జరుపబడవు. ఈపోటీకి సంబంధించిన అన్ని విషయాలలోను మా నిర్ణయమే ఖాయము, న్యాయబద్ధము, ఎంట్రీలు పంపటానికి ఇది విస్పష్టమైన షరతు. మీ అడ్రసు M. O. కూపనులోకూడ యింగ్లీషులో వ్రాయండి.

5 వ పోటీ కీ సొల్యూషన్

| | | | |
|---|---|---|---|
| 7 | 9 | 16 | 18 |
| 14 | 20 | 5 | 11 |
| 17 | 15 | 10 | 8 |
| 12 | 6 | 19 | 13 |

## WINNING STAR COMPETITION No. 6. (A. W.)

28, Venkatachala. Mudaly Street, Meersahebpet, Royapettah, P. O. MADRAS—14

# కూతురు - కోడలు

(13-వ పేజీ తరువాయి)

ఉత్తరం వచ్చింది. ఆఫీసు ఇనస్పెక్షను త్వరగా బయలుదేరి రమ్మని.

జా : నిజం!

ప్ర : నిజం, ముమ్మాటికి నిజమే. ఊఁ త్వరగా ప్రయాణ సన్నాహాలు కానియ్.

సో : (వస్తూ) యేమిటి నాయనా కానియ్యమంటున్నావ్.

ప్ర : యేం లేదు సామాను సర్దమంటున్నాను. అర్జంటుగా మావూరు వెళ్లిపోవాలి.

సో : అదేమిటి యింతలోనే యింత ముంచుకు పోయేపనేమొచ్చింది. పది రోజులు ఆఫీసుకు శలవు పెట్టేవ స్తివిగదూ.

ప్ర : మా ఆఫీసు ఇనస్పెక్షనట. అర్జంటుగా ఆఫీసుకు చేరుకోవాలి.

సో : అయితే అమ్మాయిని ఉంచి వెళ్లు నాయనా, పండగయినతర్వాత పంపిస్తాను.

ప్ర : అలా వీల్లేదండి. మీ అమ్మాయి లేకపోతే అసలే ఆఫీసుపనితో సతమతమవుతుంటే యింట్లో స్వయంపాకంగూడా పెట్టమంటారా?

సో : అయితే వెళ్ళాల్సిందే.

ప్ర : ఆఁ అక్షరాలా.

... ... ... ...

సో : అయితే జానకి ఏమిటే ఈ అర్ధాంతర ప్రయాణం?

జా : ఆఁ నీవు తెచ్చిపెట్టిందే?

సో : అదేమిటేవ్? నేనేం చేసేను?

జా : ఇంకా పైగా నేనేం చేసేనంటావేం? ఒదినను వాళ్ళపుట్టింటికి పంపిస్తే నీసొమ్మేం పోయిందేం? అందుకే వారికి కోపం వచ్చి ఉంటుంది.

సో : మీఒదినెను పంపించకపోతే ఆయన కెందుకే కోపం?

జా : అందరి తల్లులూ నీలాంటివాళ్లు కాదుటమ్మా. తమ కూతుళ్లను, అల్లుళ్లను పండక్కి పిలుచుకొందామని ఉండదూ? లేకపోతే ఇప్పుడేం యినస్పెక్షనే. మొన్ననేగదూ ఇనస్పెక్షను అయింది. వారికి కోపమే వచ్చి ఉంటుంది.

.........(జంత్ర సంగీతం)

సో : (అల్లుడు ప్రకాశంతో) యేం నాయనా కోపం వచ్చిందా?

ప్ర : దేనికి కోపం?

సో : మా కోడలిని పుట్టింటికి పంపించలేదని.

ప్ర : మీ కోడలిని పుట్టింటికి పంపించకపోతే నాకేం కోపం? మీ కోడలిమీద మీరు అధికారం చలాయిస్తారు. నాభార్య మీద నేను చలాయించుకుంటాను. దానికేం? ఎవరి యిష్టం వాళ్ళది. (పెద్దగా) జానకీ, పెట్టె బేడింగు అన్నీ సర్దేశావా? పిల్లలకు చొక్కా లెయ్యి. బండి పిల్చుకొస్తాను.

సో : బాబూ బండి! పోదుగానికొంచెంసేపాగు. రామం, రామం.

రా : (వస్తూ) యేం అమ్మా!

సో : యేమీ లేదు నాయనా, పాపం మీ మామగారు మరీ మరీ చెప్పివెళ్ళారు


పోటీ నెం. 1 గవర్నమెంటు రిజిష్టర్డ్ ఫరం నెం. 1483

# గెలవండి రు. 1,000

మొదటి ప్రయిజు రు. 750 1, 2, 3, తప్పులకు రు. 250

ముగింపు తేదీ: (మద్రాసులో) 28-5-52 ఫలితములు: 4-6-52

1. తప్పక పాటించవలసినది... — జ్ఞ ప్తి
2. సుఖజీవనానికి అత్యవసరం... — హా ర ము
3. పూర్వశాస్త్రముల ప్రకారం సప్త అధోలోకాలలో ఒకటి... — త ల ము
4. పురాణ ప్రసిద్ధుడైన మహాపురుషుడు... — ము డు
5. పురాకృత కర్మఫలానికి పరమావధిగా మానవుడు —యిది అవుతాడని భారతీయుల నమ్మకం... — గి
6. అత్యంత దుస్పృహమైనది... — వ ము
7. శృతిమించితే వికటిస్తుంది... — గ ము
8. మనిషిని ఎప్పుడూ క్రుంగదీస్తుంది... — రు వు
9. శిశువులకు బహుయిష్టమైనవి... — ట లు
10. తప్పుత్రోవలను పట్టిననాడు అపాయం తప్పదు... — ల వు

పేరు....................................

చిరునామా...............................

పంపిన ఎంట్రీల సంఖ్య...................

మేనేజరు నిర్ణయానికి బద్ధుడను. సంతకం..............................

నిబంధనలు: ఎంట్రీకి ఒకటికి 0 8-0 రుసుం వంతున తెల్లకాగితంపై అంకవేసి, జవాబు వ్రాసిపంపవచ్చును. ఎంట్రీ రుసుం మనియార్డరు ద్వారాగాని, ఇండియన్ పోస్టల్ ఆర్డరు (క్రాస్ చేయకుండ) ద్వారాగాని పంపవలెను. మనియార్డరు పంపితే, పోస్టు రసీదు కూడా జతపరచవలెను. పూర్తి నిబంధనల కాగితం కోరినవారికి పంపబడును.

**VIRGO TRADING Co., Telugu Cross Word No. 1.**

5-A. Leonard Street, Royapettah, Madras-14.

గదా! పండక్కి వెళ్ళకపోతే కోపం వస్తుంది. మర్నాడు సాయంకాలమే లలితను తీసుకుని మీ మామగారూరు పోయి పండగ నాలుగు రోజులూ అక్కడ ఉండిరా.

రా: అదేమిటమ్మా మేమిద్దరం అక్కడికెళ్ళికూచుంటే బావ చెల్లాయివాళ్ళ సంగతెవరు చూస్తారు?

సో: నేను లేనుటరా! నీ కెందుకు నువ్వు పోయిరా.

రా: సరేనమ్మా నీ యిష్టం (పెద్దగా) లలితా మనం సాయంకాలం బండికి మీ వూరు పోదాం; రెడీగా ఉండు.

ప్ర: యేయ్‌జానకీ? పెట్టె బెడ్డింగు ఎక్కడివక్కడ పెట్టేసెయ్. ఇప్పుడు ప్రయాణం వద్దులే.

సో: నాయనా ఈమాత్రం దానికి కోపం తెచ్చుకోవాలా? నాతో చెప్తే సరిపోదూ.

ప్ర: మెల్లగా చెప్తే మీరు వినకపోతిరి. అందరికూతుళ్ళూ మీ కూతురులాంటివాళ్ళు గాదుటండీ. యింట్లో కూతు రొకటే, కోడ లొకటినా. మీ కూతురు దగ్గరనుంచి ఒక వారంరోజు లుత్తరం రాకపోతే తపించిపోతారే. అందరి తల్లులకూ అలా ఉండదూ? మీ కూతురుని కాఫీ తాగేవా అని పరామర్శచేస్తారే; కోడలి నెందుకలాగే పరామర్శించరు? మీ కూతురు క్షేమం సుఖంకోసం ఆదుర్దాపడినట్లు మీ కోడలి సుఖ క్షేమాలకోసం ఎందుకు ఆదుర్దా పడరు? మీ కూతురు చాకిరీచేస్తే ఎక్కడ నలిగిపోతుందో అని చూస్తారే, మీ కోడలి విషయం కూడా అలా ఎందుకనుకోరు? మీ కూతురు సుఖిస్తుంటే చూడాలని మీ కున్నట్లు యితరులకు కూడా తమ కూతుళ్ళ పట్ల అలాగే ఉంటుందని ఎందుకనుకోరు.

సో: నాయనా నా బుద్ధి గడ్డితిన్నది. యిప్పుడు తెలిసొచ్చింది. ఇంక నా కూతురునూ, కోడలునూ, ఇద్దరినీ సమానంగా చూసుకొంటాను.

రా: వెళ్ళొస్తా బావగారూ?

ప్ర: పోయిరావోయ్ రామం? వెళ్ళి పండుగ నాలుగురోజులూ మామగారింట్లో సంతోషంగా గడిపిరా.

ల: వెళ్ళొస్తా నన్నయ్యగారూ?

ప్ర: క్షేమంగావెళ్ళి క్షేమంగా తిరిగిరా అమ్మా. ★

గనోక్యూర్
అన్నిసెగలకు గంటలలోగుణము
ఈశ్వర ఫార్మశి, రాజమండ్రి.

## కొత్తకారు

(5-వ పేజీ తరువాయి)

కాని అప్పటికే ఆలస్యమైంది. భిక్షకురాలి కాలికి దెబ్బ. నెత్తురు కారుతోంది.

"అప్పుడే చెప్పాను నెమ్మదిగా నడపండని. విన్నారు కారు"

నాకు కాళ్ళాడలేదు. వొళ్ళు నఖశిఖ పర్యంతం కంపించి పోతోంది.

కారు ప్రమాదం!...పోలీసు!!...కేసు!!!...కోర్టు!!!! దండన!!! నలుగురిలో అవమానం!!!...ఎన్నో బుర్రలో ఒక్కమాటు గిర్రున తిరిగాయి. కాళ్ళక్రింద నుంచి నేల పడిపోతున్నట్లనిపించింది. మడ్ గార్డుని గట్టిగా పట్టుకు నుంచున్నా. ఏం చేయడానికి తోచలేదు. మంచివేళ యింకెవరూ చూడ్డంలేదు. మాఆవిడ ప్రథమ చికిత్స చేస్తోంది. అబ్బ! ఫరవాలేదు. గాయం పెద్దదికాదు. ముష్టిది లేచి కూర్చుంది. నాకు కొంత ధైర్యం వచ్చింది. రుమాలుతో చెమట తుడుచుకుంటూ 'కారుశబ్దం వినిపించలేదూ! అలా చెవిటిదానిలా నడుస్తావు" అని గదమాయించాను తప్పు నామీదవున్నా డబ్బున్నవాడిని గనుక.

"అవును బాబయ్యా ఏదో యింట్లో చంటిపిల్లాడ్ని వదలివచ్చాను. పాలుకేవు రేంచేస్తుంటాడో అని ఆలోచిస్తూ నడుస్తుంటిని, బాబయ్యా." అంది. ఎంత అమాయకురాలు!

"రోడ్డుమీద నడుస్తున్నప్పుడు ఆలోచనలేమిటి. ఈపాటికి చచ్చేదానివి, నేను కారు నాపకపోతే," అన్నా (పచ్చి అబద్ధం!) అధికార స్వరంతో.

"చిత్తం! బాబయ్యా! క్షమించాలి."

బ్రతుకుజీవుడా! చావు తప్పి కన్ను లొట్టవోయిం దన్నట్టు గండం గడిచింది. దానికి ఓరూపాయి పడేశాను. ముష్టిది గాయం బాధని మరచి: "ధర్మదాతలు, నూరుకాలాలపాటు సుఖంగా వుండాలి" అని చేతులెత్తి దండం పెట్టింది.

నామనస్సు కళవళపడింది,

"లతా యెక్కు కారు, పోదాం," అన్నాను.

"బీచికి యింకోమాటు పోవచ్చు, కారుని యింటివైపుకు త్రిప్పండి" అంది లత. ★

## సినిమా వార్తలు

(43-వ పేజీ తరువాయి)

బొంబాయినుండి వెలువడే చాల చిత్రాలకంటే పాతాళభైరవి మెరుగేనని చెప్పాలి.

* * *

హిందీ సంగీత దర్శకుడు సి. రామచంద్ర స్వయంగా "ఝంఝూర్" అనే చిత్రం తయారుచేస్తున్నాడు. అందులో కామినీ కౌశల్, సజ్జన్ నటిస్తున్నారు. రామచంద్ర సంగీతం రచిస్తున్నాడు.

## గ్రంథస్వీకారం

స్వతంత్రవాణి: కొత్త వారపత్రిక సంపాదకుడు: కాశీభొట్ల వెంకటేశ్వర్లు. వెల 2 అణాలు.

ప్రథమ సంచికలో వావిలాల గోపాలకృష్ణయ్యగారు నందికొండ ప్రాజెక్టును గూర్చిన వివరాలు ప్రచురించారు. రాజకీయాలు, సినిమా, మొదలైన మంచి శీర్షికలు వున్నాయి. కార్యాలయం: 43, నల్లన్న ముదలి వీధి, మద్రాసు — 14.

శతమూలికాదిలేహ్యము
లోహాభ్రకసింధూరముతో సహా సేవించిన సమస్తసుఖవ్యాధులు, ఎఱుపు తెలుపు మచ్చలు, బగ్గలు నపుంసకత్వము నివారించి వీర్యవృద్ధి, బలము, నరముల పటుత్వము కలుగజేయును స్త్రీలబుతుశూలలు, కుసుమరోగములు, నష్టసంతానము నివారించి మంచిసంతానము కలుగజేయును. 40 దినములకు మందు రు 18.
శ్రీ భుజంగరావైద్యశాల
తాళ్ళరేవు, తూర్పు గోదావరి జిల్లా.

Edited, Printed&Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press, 7, Thambu Chetty St., Madras